క్లుప్తంగా

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో తాత్కాలిక గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.భీమార్జునరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్ సబ్జెక్ట్ –1, కంప్యూటర్ సైన్స్ లేదా కంప్యూటర్ అప్లికేషన్ –1 ఖాళీలు ఉన్నాయని, పీజీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, సెట్, బోధన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 28వ తేదీలోగ దరఖాస్తులను కళాశాలలో అందజేయాలన్నారు.

నాణ్యతతో నిర్మించాలి



ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ నిర్మాణానికి ముగ్గు పోయిస్తున్న సర్పంచ్ శిరీష

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపల సింగారంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి సోమవారం ముగ్గు పోయించారు. భవనాన్ని నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ఏఈ గడుసు జితేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అన్నెం కొండారెడ్డి, కాంట్రాక్టర్ దేవరం బాలకృష్ణ, అనిల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

మునగాల : తమ చిన్ననాటి మిత్రుని కుమారుడు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆనాటి మిత్రులు అతని కుటుంబానికి అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన లారీ డ్రైవర్ లంజేపల్లి మధు 2018లో గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు. బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యనభ్యసిస్తున్న అతని పెద్ద కుమారుడు సైతం అనారోగ్యంతో ఈనెల 22న మృతిచెందాడు. పేద కుటుంబం కావడంతో అతని భార్య రమణ కూలీనాలీ చేసుకొని జీవనం సాగిస్తోంది. దీంతో మధు మిత్రులు బాధిత కుటుంబానికి సోమవారం రూ.18,500 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు కోదాటి శ్రీనివాస్, శెట్టి గిరి, బోనాల వెంకన్న, రుద్ర నాగేశ్వరరావు, ఎల్‌పీ.రామయ్య, సీహెచ్.ముత్తయ్య, నెమ్మాది నాగేశ్వరరావు, నారాయణ, నాగరాజు, వెంకటేశ్వర్లు, మాధవరావు, జహంగీర్ పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా కుర్ర గోపియాదవ్



నియామకపత్రం అందజేస్తున్న రాజేష్

గరిడేపల్లి : మండల కేంద్రంలో సోమవారం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. జిల్లా అధ్యక్ష పదవికి మున్నా మధుయాదవ్, కుర్ర గోపియాదవ్‌ల మధ్య పోటీ ఉత్కంఠభరితంగా సాగింది. మధుయాదవ్‌పై 24 ఓట్ల తేడాతో కుర్ర గోపి గెలుపొందారు. వెంకటరాంపురం గ్రామానికి చెందిన గోపియాదవ్‌ను జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ నియామకపత్రం అందజేశారు. గోపియాదవ్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన గెలుపుకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



కీత భద్రయ్య, అధ్యక్షుడు

నేరేడుచర్ల : పెరిక సంఘం మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కీత భద్రయ్య, ఉపాధ్యక్షులుగా మల్లేపల్లి సైదులు, పిన్నెల్లి మల్లేశ్వరరావు, కీత కనకరావు, ప్రధాన కార్యదర్శిగా పిన్నాని జనార్దన్, కోశాధికారిగా శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సైదులు సభ్యులుగా లక్ష్మయ్య, జానయ్య, నాగరాజు, సత్యనారాయణ, వెంకయ్య, రామ్మూర్తి, సత్యనారాయణలను ఎన్నుకున్నారు.

‘దళితబంధు’ అమలుపై కలెక్టర్‌కు వినతి

హుజూర్‌నగర్‌రూరల్ : దళితబంధు పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని మండలంలోని లక్కవరం గ్రామ వార్డు సభ్యులు మేరిగ రామయ్య, కస్తాల శాంతయ్య కోరారు. ఈమేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. గ్రామానికి వచ్చే దళితబంధు యూనిట్లలో సర్పంచ్, ఎంపీటీసీలు తమ బంధువులకు, బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చే యోచనలో మంతనాలు జరుపుతున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు గ్రామంలో విచారణ చేపట్టి నిరుపేదలైన అర్హులకు కేటాయించాలని కోరారు.

రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



నడిగూడెం : రత్నవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



కోదాడరూరల్ : గంగమ్మ జాతరలో నృత్యాలు చేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ అని, ఉచిత విద్యుత్‌పై వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిమిర్యాల రైతు వేదికలో నిర్వహించిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమ పథకాలతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఇబ్బందులు తప్పవని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, వైస్ ఎంపీపీ మల్లెల రాణిబ్రహ్మయ్య, ఎంపీటీసీలు కలకొండ సౌజన్య, శంకరశెట్టి కోటేశ్వరరావు, యరమల క్రాంతికుమార్, గడిపుడి శ్రీకాంత్, సాధినేని అప్పారావు, బెంజిమెన్, వీరబాబు, బాబ్జి తదితరులు ఉన్నారు.

సంప్రదాయ పండుగలకు తెలంగాణ నిలయం

కోదాడరూరల్ : సంప్రదాయ పండుగలకు తెలంగాణ నిలయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గణపవరంలో నిర్వహించిన గంగమ్మ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యాదవ సంప్రదాయంలో కత్తులతో నృత్యం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సర్పంచ్ పొట్టా శ్రీవిజయకిరణ్, ఉపసర్పంచ్ బత్తుల కోటయ్య, మట్టపల్లి, మధుసూదన్, శ్రీను, నాగరాజు, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి

అనంతగిరి : రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని త్రిపురవరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, గింజుపల్లి రమేష్, వెంపటి వెంకటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటీసీ జానకినారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ ఇస్తున్న ఘనత కేసీఆర్‌దే

నడిగూడెం : రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం మండలంలోని రత్నవరం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల కోసం బీఆర్‌ఎస్ ప్రభుతం అనేక అభివృద్ధి పథకాలు అమలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నేతలు ఓర్వలేక అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

డాంబర్ ప్లాంట్ పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..



పాలెఅన్నారం పరిధిలోని డాంబర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఆర్‌ఐ

చిలుకూరు : మండలంలోని పాలెఅన్నారం పరిధిలో కళాశాలల సమీపంలో ఉన్న డాంబర్ ప్లాంట్‌ను సోమవారం రెవెన్యూ, పంచాయతీ అధికారులు పరిశీలించారు. డాంబర్ ప్లాంట్ రన్నింగ్ సమయంలో వస్తున్న పొగతో జరిగే అనార్థాలపై ‘కమ్మేస్తున్న కాలుష్యం’ అనే శీర్షికతో సోమవారం సాక్షి దినపత్రికలో వచ్చిన కథనంపై స్పందించిన ఎంపీడీఓ ఈదయ్య, ఆర్‌ఐ మంజుల డాంబర్ ప్లాంట్‌ను పరిశీలించారు. పొగరాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్లాంటు నిర్వాహకులకు సూచించారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ప్రాథమిక నివేదిక పంపనున్నట్లుగా తెలిపారు. మంగళవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ప్లాంట్‌ను తనిఖీ చేయనున్నట్లు చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్లాంటుపై చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సారిక తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల ఎదుట రాస్తారోకో



ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట రాస్తారోకో చేస్తున్న నాయకులు

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పలు వృత్తి విద్య కోర్సులను బోధించే అతిథి అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆయా పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కళాశాల ఎదుట ప్రధాన రహదారిపై పలు సంఘాలు, పార్టీల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. వారు మాట్లాడుతూ అధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, కాంగ్రెస్ మండల కార్యదర్శి వేపూరి సుధీర్, టీడీపీ మండల నాయకుడు థామస్, తదితరులు పాల్గొన్నారు.

పార్క్ నిర్మాణ పనులు చేపట్టాలి



నేరేడుచర్లలోని పార్క్ స్థలంలో నిరసన తెలుపుతున్న బీఎస్‌పీ నాయకులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని జాన్‌పహాడ్ రోడ్డులో పార్క్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలం వద్ద సోమవారం బీఎస్‌పీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్ మాట్లాడుతూ ఎకరం 7 గుంటల స్థలంలో రూ.65 లక్షల వ్యయంతో 2020లో రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పార్క్ నిర్మాణ పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉందన్నారు. పార్క్ స్థలం పిచ్చి మొక్కలతో నిండిపోయిందని, కొందరు ఆ స్థలాన్ని ఆక్రమిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఎస్‌పీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మొండెం రమణ, మండల అధ్యక్షుడు నాగార్జున, మండల కన్వీనర్ సురేష్‌బాబు, గోవర్ధన్, స్వరూప్, మనోహర్ తదితరులు ఉన్నారు.

విరాళం అందజేత

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో భోజనశాల నిర్మాణానికి ము నగాల మండలం బరాఖత్‌గూడెంకు చెందిన జెట్టి శ్రీనివాసరెడ్డి– అనిత దంపతులు సోమవా రం ఆలయ ఆవరణలో రూ.30 వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో సాయి ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువాకు నివాళి



జాషువా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రహీం, తదితరులు

కోదాడఅర్బన్ : సమాజంలో సామాజిక రుగ్మతలను రూపుమాపిన మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా అని కోదాడ గ్రంథాలయ చైర్మన్ ఎస్‌కే రహీం అన్నారు. సోమవారం జాషువా వర్ధంతిని పురస్కరించుకొని కోదాడ గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సభ్యులు, రీడర్స్ రాధాకృష్ణ, ఉపేందర్, దేవమణి, వెంకట్, సైదులు, రవీంద్రబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ

గరిడేపల్లి : మండలంలోని అబ్బిరెడ్డిగూడెంలో జెడ్పీ నిధులు రూ.3 లక్షలతో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులకు జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వనజ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, సర్పంచ్ చిలక కాశయ్య, ఎంపీటీసీ ఇసాక్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగయ్య, వీరస్వామి, ఉపేందర్‌రెడ్డి, మండవ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా విద్యుత్ సరఫరా

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురం విద్యుత్ సబ్‌స్టేషన్ ద్వారా సిరిపురం, నారాయణపురం గ్రామాలకు గత వారం రోజులుగా విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉంది. సమయపాలన లేకుండా గంటల తరబడి విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో రైతులు, ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు సబ్‌స్టేషన్ నుంచి రాత్రి ఎనిమిది గంటలవరకు కూడా విద్యుత్ సరఫరా కాకపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందికి, అధికారులకు ఫోన్ చేసినా స్పందన కరువైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ సరఫరాలో సమయపాలన పాటించాలని ప్రజలు కోరుతున్నారు.

శ్మశానవాటిక సర్వే చేయాలని వినతి

మునగాల : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గల మున్నూరు కాపు శ్మశానవాటిక అభివృద్ధిలో భాగంగా శ్మశానవాటిక భూమిని సర్వే చేయించాలని మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మున్నూరు కాపు సంఘం నాయకులు తాటికొండ సురేష్, సైదులు, గోపి, మధు, వెంకటేశ్వర్లు, కాసర్ల అఖిల్ పాల్గొన్నారు.

భారీ వర్షం.. రోడ్లన్నీ జలమయం



గణపవరం క్రాస్‌రోడ్డులో జలమయమైన రోడ్డు

మునగాల : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు కురిసిన వర్షంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మండల కేంద్రంలో పలు వీధులు వాగులను తలపించాయి. పలువురి ఇళ్లల్లోకి వరదనీరు చేరింది. ముఖ్యంగా గణపవరం క్రాస్‌రోడ్డులో కొక్కిరేణి రోడ్డుపై మోకాళ్ల లోతు నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా గత కొంతకాలంగా సరైన వర్షం లేక అల్లాడిన రైతాంగానికి ఈ వర్షంతో ఊరట లభించింది. 3.5 ఎంఎం వర్షపాతం నమోదయింది.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : పట్టణంలో సోమవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఉదయం నుంచి రాత్రివరకు మోస్తరు వర్షం కురిసింది. దీంతో పట్టణంలో జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. కూలీ పనులకు వెళ్లే వారికి, ఇతర చిరు ఉద్యోగుల పనులకు ఆటంకం కలిగింది. వర్షంతో వ్యవసాయ పనులకు ఊతమిచ్చినట్లు అయిందని రైతులు పేర్కొన్నారు.

చిలుకూరులో ఎడతెరిపి లేని వర్షం

చిలుకూరు : తుఫాన్ ప్రభావంతో సోమవారం మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వానకు పొలాల్లో నీళ్లు నిండుగా నిలిచిపోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ పొలాల దుక్కలు దున్నుకుంటున్నారు. మండలంలో

మోతె మండలంలో..

మోతె : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో గ్రామాల్లో వీధులన్నీ నిండి నాలాలు పొంగి పొర్లాయి. పలు గ్రామాల్లో చెర్వులు, కుంటలు, వాగుల్లో వర్షపు నీరు భారీగా చేరింది. మండలంలో 11.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మండలంలో భారీ వర్షం కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షంలో ఇళ్ల నుంచి బయటకు రావద్దని మోతె తహసీల్దార్ యాదగిరి అన్నారు. చెట్ల కింద నిలబడవద్దని, విద్యుత్ స్తంభాలను తాకవద్దని సూచించారు.

అమానవీయంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలి

హుజూర్‌నగర్ : ఏపీలోని ఒంగోలు జిల్లాలో దళిత యువకుడిపై మూత్రం పోసి అమానవీయంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలని పీవీరావు మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు పోతుల జ్ఞానయ్య కోరారు. సోమవారం ఆయన హుజూర్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడారు. మానవ రూపంలో ఉన్న మృగాలు చేసిన ఈ అకృత్యాన్ని వాట్సాప్‌లో పెట్టడం వారి దురహంకారాన్ని చాటుతోందన్నారు. పాలడుగు రాజు, జె.ప్రసాద్, పాపారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

గరిడేపల్లి : మణిపూర్‌లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం, హత్య చేసినా ఇప్పటికీ ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని, వెంటనే ఆ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకులు మురళి, సోమయ్య, ముత్తయ్య, ఉప్పలయ్య, కాశీ, సైదులునాయక్, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి

కోదాడఅర్బన్ : మణిపూర్ కుకీ తెగకు చెందిన ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగిక దాడి చేయడాన్ని టీపీటీఎఫ్ కోదాడ మండల అధ్యక్షుడు బడుగుల సైదులు సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై భారత ప్రధాని, మణిపూర్ ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని అక్కడ పరిస్థితిని చక్కదిద్దాలన్నారు. ఘటలకు బాధ్యులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ : పట్టణ శివారులో గల తమ పొలం చుట్టూ ఉన్న ఫెన్సింగ్ తొలగించి అక్రమంగా పొలంలోకి ప్రవేశించడమే కాకుండా, కులం పేరుతో దూషించిన నిందితులపై చర్యలు తీసుకోవాలని నందిగామ ప్రదీప్ కోరారు. ఈ విషయమై కోర్టులో ఫిర్యాదు చేసినట్లు ఆయన సోమవారం హుజూర్‌నగర్‌లో విలేకరులకు తెలిపారు. పోలీస్ అధికారులు విచారణ చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పారదర్శకంగా ఎంపిక చేయాలి

మునగాల : బీసీ రుణాలకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షుడు చింతకాయల నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పార్టీలకతీతంగా ఎంపిక చేయాలని కోరారు.

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

కోదాడఅర్బన్ : విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షణ, కేజీబీవీ, యూఆర్‌ఎస్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించి సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ సమగ్ర శిక్షణ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులు సీతారాం, సుజాత, సురేష్, శంకరాచారి, శ్రీనివాసరావు, ప్రమీల, శ్రీనివాస్, అనురాధ, వెంకటరమణ, హైమావతి, హేమలత, కృష్ణకుమారి, విజయనిర్మల, కవిత తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి పరిధిలో గల ఎన్‌సీఎల్ కాలనీకి చెందిన అశ్విన్‌త్రిలోక పావని అనారోగ్యంతో చికిత్స పొందుతుండటంతో ఆమెకు మంజూరైన రూ.30వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య మఠంపల్లిలో అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాసరి వెంకటరమణ, గ్రామ శాఖ అధ్యక్షుడు కంబాల మురళి, పరాశరం అయ్యప్పాచార్యులు, వెంకటేష్, ముత్తు, ఇమ్మానియేల్, రాంబాబు, కిరణ్, నాగరాజు, నరసింహారాజు, తదితరులు పాల్గొన్నారు.

బీసీబంధు ప్రకటించాలి

చిలుకూరు : రాష్ట్రంలో 50 శాతం ఉన్న బీసీలకు ప్రభుత్వం బీసీ బంధు ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్‌నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కొండాపురంలో జరిగిన బీసీ సంఘం సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో మంది బీసీ బిడ్డలు బలిదానం చేసుకున్నారని, అలాంటి బీసీలకు బీసీ బంధు ఎందుకు ఇవ్వరని మండిపడ్డారు. బీసీ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు బాషం వంశీయాదవ్, పచ్చిపాల రామకృష్ణ, సుధాకర్, ఇమ్రాన్, పాపయ్య పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నడిగూడెం : కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మైనార్టీ సంఘం నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్ : కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు

నడిగూడెం : ముస్లిం మైనార్టీలకు 100 శాతం రాయితీపై లక్ష రూపాయలు రుణాలు మంజూరు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో సోమవారం మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ సీనియర్ నాయకుడు ఎస్‌కే.ఖలీల్ అహ్మద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.జలీల్, జానిమియా, వై.నాగేశ్వరరావు, గౌస్, బుడిమియా, జాని, షాబుద్దీన్, అనీఫ్, రఫీ, రంజాన్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామ రెవెన్యూ సహాయకులకు పేస్కేల్ ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని వీఆర్‌ఏల సంఘం హుజూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు మేకపోతుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, తన్నీరు హరీష్‌రావు, కల్వకుంట్ల కవిత చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు పుట్టపంగు వీరబాబు, వీఆర్‌ఏలు చెన్నయ్య, సతీష్, శ్రీనివాస్, సునీల్ పాల్గొన్నారు.

తెలంగాణ యూత్ ఐకాన్ కేటీఆర్



కోదాడ : ఆజాద్‌నగర్‌లో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడ : కేక్ కట్ చేస్తున్న శశిధర్‌రెడ్డి, నాయకులు

కోదాడ : రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్ తెలంగాణ యూత్ ఐకాన్ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని ఆజాద్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రగతి మహిళా మండలి కార్యాలయం ఆవరణలో ఆయన మొక్క నాటారు. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో..

కోదాడ : కోదాడ బస్టాండ్ సెంటర్‌లో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ నాయకుడు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి వ్యవసాయ కూలీల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని బాబు, పెండెం వెంకటేశ్వర్లు, బొలిశెట్టి నాగేంద్రబాబు, రాయపూడి వెంకటనారాయణ, గుండపనేని నాగేశ్వరరావు, రాజు, సత్యనారాయణ, ప్రవీణ్, సుధాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

కోదాడరూరల్ : మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణ పరిధిలోని కొమరబండ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బీఆర్‌ఎస్‌వీ పట్టణ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అఖిల్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు మామిడి రామారావు, దేవవంగు ధనమూర్తి, హెచ్‌ఎం రామారావు, వెంకటేష్, గోపి, అఖిల్, భాను, సతీష్, రవి, సాయి తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో..

మునగాల : మండలంలోని ముకుందాపురం పరిధిలో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం కోదాడ పట్టణానికి చెందిన వనపర్తి సేవాదళ్ ట్రస్టు ఆధ్వర్యంలో మంత్రి కె.తారకరామారావు 47వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుస్తులు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ బషీరుద్దీన్, ఎండీ.సాదిక్, , ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, ట్రస్టు సేవాదళ్ సభ్యులు మునగ శ్రీను, కొక్కు వినయ్, పృథ్వీ పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేసేవరకు ఉద్యమం ఆగదు

నడిగూడెం : జీపీ వర్కర్లను రెగ్యులరైజ్ చేసేంతవరకు ఉద్యమం ఆగదని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జీపీ వర్కర్ల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి బాదె నర్సయ్య, నాయకులు సైదులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల భిక్షాటన

చిలుకూరు : గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు చేసున్న సమ్మెకు ప్రభుత్వం స్పందన లేకపోవడానికి నిరసనగా సోమవారం జీపీ కార్మికులు సోమవారం చిలుకూరు బస్టాండ్ సెంటర్‌లో దుకాణాల్లో భిక్షాటన చేశారు. కార్యక్రమంలో జీపీ సంఘం అధ్యక్షుడు కట్టెకోల శ్రీనివాస్‌రావు, జీపీ కార్మికులు తిరగమళ్ల వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, షేక్ జాకీర్‌హుస్సేన్, తిరపయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పాలకూరి బాబు డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట గత 19 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు సోమవారం సీపీఐ తరఫున సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, రాష్ట్ర కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, నాయకులు జక్కుల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె

కోదాడరూరల్ : తమ సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగుతుందని జీపీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమ్మెలో పాల్గొని మాట్లాడారు. సమ్మెలో భాగంగా వంటావార్పు చేపట్టి నిరసన తెలిపారు. ముత్తయ్య, కరీం, కొండలు, రామారావు, నరేష్, చందు, శ్రీను తదితరులు ఉన్నారు.

మునగాల : గత 19 రోజులుగా తమ డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెలో పాల్గొంటున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమ్మెకు ఆయన సంఘీభావం ప్రకటించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, కార్మికుల సంఘం నాయకులు బండారు గుర్వమ్మ, వెంకన్న, బజారు తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె సోమవారం కొనసాగింది. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు, వెంకటేశ్వర్లు, సైదులు, మరియమ్మ, శ్రీనివాసరావు జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

మఠంపల్లి : జీఓ నంబర్ 60 ప్రకారం పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ సంఘం జిల్లా నాయకురాలు శాంతాకుమారి కోరారు. సోమవారం మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా, పంచాయతీ సిబ్బంది యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటి రవి తదితరులు పాల్గొన్నారు.